

సంపుటి (Volume): 14 సంచిక (Issue): 285 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ



గురువారం THURSDAY 10.4.2025 | వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline


నమస్తే ప్రత్యేకం



హమారా సిటీ! హమారా వర్సిటీ!!

# జంగల్.. దంగల్




### మరో జింక బలి

'కంచ గచ్చిబౌలి భూముల్లో ఉన్నది అడవే కాదు' అన్న రేవంత్ సర్కారుకు మరో జింక మరణం చెంపపెట్టుగా నిలిచింది. హెచ్‌సీయూ భూముల్లోని పచ్చని అడవులను రేవంత్ సర్కారు మట్టుబెట్టడంతో ఆవాసం కోల్పోయిన జింకలు ఒక్కొక్కటిగా కుక్కలకు బలవుతున్నాయి. ఇప్పటికే రెండు జింకలు చనిపోగా బుధవారం మరో జింక కుక్కల గుంపు దాడిలో ప్రాణాలు విడిచింది.

## సుప్రీం బృందానికి కంచ గచ్చిబౌలి అడవి స్వాగతం



హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తేతెలంగాణ): కంచ గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయి పరిశీలించి, వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయడానికి సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన పర్యావరణ, అటవీశాఖల ఎంపవర్డ్ కమిటీ (సాధికారిక కమిటీ) సభ్యులు బుధవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్‌తో పాటు మరో ముగ్గురు సభ్యుల బృందం హోటల్ తాజ్ కృష్ణాలో రాత్రి బస చేశారు. గురువారం ఉదయం 9 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి 10 గంటలకు గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుంటారు. అక్కడ కంచ గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ప్రభుత్వ, ఉన్నతాధికారులతో సమావేశం అవుతారు. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసిన అనంతరం సాధికారత కమిటీ సాయంత్రం ఢిల్లీకి తిరుగుప్రయాణమవుతుందని సమాచారం.

### అది అడవే.. ఎందుకంటే..!

- **గోదావర్మన్ తిరుముల్‌క్పాడ్ వర్సెస్ కేంద్రం కేసులో సుప్రీం తీర్పు**

అది ప్రైవేటు భూమిగానీ.. సర్కారు జాగాగానీ.. కనీసంగా పది హెక్టార్లకు మించిన విస్తీర్ణంలో చెట్లు విస్తరిస్తే అది అడవేనని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.

- **క్యోటో ఒప్పందం ప్రకారం**

ఉన్న భూమిలో పది శాతం విస్తీర్ణంలో నీడనిచ్చే చెట్లు ఉంటే కచ్చితంగా దానిని అడవిగా పరిగణించాలని అంతర్జాతీయ ఒప్పందాలు చెప్తున్నాయి.

- **తెలంగాణ సర్కారు జీవో 23 ప్రకారం**

కనీసంగా రెండు హెక్టార్లకు మించిన స్థలంలో చెట్లు ఉంటే వాటిని ముట్టుకోవాలన్నా అటవీ శాఖ అనుమతి తప్పనిసరి. ఇది తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 23 సారాంశం.

- **వన్యప్రాణి ఒప్పందం- 1972 ప్రకారం**

ఇక.. మన జాతీయ పక్షి నెమలినే కాదు; దాని గుడ్డును చిదిమినా కనీసం మూడేండ్ల పాటు కటకటాలు లెక్కించాల్సిందేనని వన్యప్రాణి చట్టాలు హెచ్చరిస్తున్నాయి.

మరి... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఒకటీ అరా కాదు! 400 ఎకరాల విస్తీర్ణంలో దట్టమైన చెట్లు, అరుదైన జీవజాలం ఉంటే రాష్ట్ర ప్రభుత్వమే దానిని అడవి కాదంటున్నది. చట్టాలను తుంగలో తొక్కి వందల ఎకరాల్లో అడవిని ధ్వంసం చేయడంతో పాటు యథేచ్ఛగా వన్యప్రాణి చట్టాలను ఉల్లంఘించి మూగజీవాల ఉసురు తీసుకున్నది. మరి సుప్రీంకోర్టు బృందం దీనిపై ఏమిచెప్పనున్నది?

## ఇది అడవి కాదన్నవాడు మూర్ఖుడే!

### హెచ్‌సీయూలో కండ్ల ముందు 400 ఎకరాల అటవీ ప్రాంతం
### అడవే కాదంటూ చట్టాలను చదవకుండా అడ్డగోలు వాదనలు
### బహిరంగ ప్రదేశాల్లో చెట్లు పెరిగినా అడవే అంటున్న చట్టాలు

తేల్చి చెబుతున్న సుప్రీం కోర్టు తీర్పులు, అంతర్జాతీయ ఒప్పందాలు

- చెట్లను నరికేందుకు అటవీ శాఖ అనుమతి, అందుకు దరఖాస్తు తప్పనిసరన్న జీవో 23
- రెండు హెక్టార్ల విస్తీర్ణం దాటితే కచ్చితంగా అడవిని ముందస్తు మదింపు చేయాల్సిందే
- అడవి నుంచి నెమలి గుడ్డును తీసుకువెళ్లినా నేరమేనంటున్న వన్యప్రాణి రక్షణ చట్టం
- వర్సిటీలో వందల నెమళ్ల ఆవాసాల ధ్వంసం
- అటవీ, వన్యప్రాణి, వాల్టా చట్టాలను తుంగలో తొక్కిన రేవంత్‌రెడ్డి సర్కారు
- అడవి కాదంటూ అటవీ శాఖ నివేదికతో తప్పుదోవ పట్టించేందుకు యత్నం
- భూమి సర్కారుదని దౌర్జన్యంగా బోర్డులు




జీవోఎంఎస్ 54 ప్రకారం ఇది టీజీఐఐసీకి చెందిన భూమి అంటూ కంచ గచ్చిబౌలి (హెచ్‌సీయూ)లో రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన బోర్డు

*(గుండాల కృష్ణ-వర్థెల్లి వెంకటేశ్వర్లు)*

హైదరాబాద్/సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలోని 400 ఎకరాల విస్తీర్ణంలోని అడవిని మాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నానా తంటాలు పడుతున్నది. అధికారిక నివేదికల్లో అక్కడ అసలు అడవే లేదని భ్రమింపజేసేందుకు ప్రయత్నిస్తున్నది. కానీ దాచేస్తే దాగేందుకు అక్కడేవో రెండు పిల్ల మొక్కలు లేవు.. వందల ఎకరాల విస్తీర్ణంలో అరుదైన జీవవైవిధ్యంతో వేలాది చెట్లు, వందలాది జంతుజాలాన్ని ఒడిలో పెట్టుకున్న అడవి తల్లి కనిపిస్తున్నది. అయితే అది అడవే కాదంటూ కొందరు మూర్ఖంగా మాట్లాడుతున్నారు. రాజకీయ నేతలు వేరు.. కానీ చట్టాలను రూపొందించే ప్రజాప్రతినిధులు! చట్టాలను అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే ఈ వాదన చేయడం ఇప్పుడు జాతీయస్థాయిలో తెలంగాణకు అప్రతిష్ఠను తీసుకువస్తున్నది. అది ప్రైవేటు భూమి గానీ.. సర్కారు జాగాగానీ... కనీసం పది హెక్టార్లకు మించిన విస్తీర్ణంలో చెట్లు విస్తరిస్తే అది అడవేనని సుప్రీంకోర్టు గోదావర్మన్ తిరుముల్‌క్పాడ్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో నిర్వచనం 3వ పేజీలో



### ట్రంప్ టారిఫ్ బ్రేక్

90 రోజులపాటు అమలును ఆపేసిన అమెరికా


చైనాపై 125 శాతానికి సుంకాల పెంపు 8

**ఇప్పటికే రాలిన మట్టిపూలు 469**

### 20 బోర్లేసినా చుక్కనీరు పడలే

ఆందోళన, అప్పులభారంతో నిర్మల్ రైతు బలవన్మరణం 12

**ముహూర్తం:** గురువారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-31. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి రాత్రి 1-00 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి పగలు 12-25 వరకు, తదుపరి ఉత్తరఫల్గుణి. వర్జ్యం: రాత్రి 8-23 నుంచి రాత్రి 10-10 వరకు. రాహుకాలం: పగలు 1-50 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-13 నుంచి ఉదయం 10-02 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: లేదు.



## ధాన్యం.. అమ్మలేక దైన్యం

**రేవంత్ సర్కారు తీరుతో రైతుల గోసగోస**



**సాగు నీళ్లివ్వండి..**

సదర్మాట్ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని నిర్మల్-మంచిర్యాల ప్రధాన రహదారి నచ్చన్ ఎల్లాపూర్ వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులు

- వడ్ల కొనుగోళ్లపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం
- 29 జిల్లాల్లో ఒక్క గింజా కొనని వైనం
- 21 జిల్లాల్లో ఒక్క సెంటర్ ఓపెన్ చేయలే
- కోతలు ఊపందుకున్నా కేంద్రాలు కరువు
- 8200 కేంద్రాల్లో ప్రారంభించినవి 1272
- 3 జిల్లాల్లోనే తూతూమంత్రంగా ప్రారంభం
- ధాన్యం ఆరబోసి.. రైతుల పడిగాపులు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): యాసంగి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. ఇప్పటివరకు 21 జిల్లాల్లో ఒక్కటంటే ఒక్క కేంద్రం కూడా ప్రారంభించలేదు. 29 జిల్లాల్లో ఒక్క వడ్ల గింజ కూడా కొనుగోలు చేయలేదు. 20 రోజుల క్రితమే కొనుగోళ్లు ప్రారంభించినట్టు ప్రకటించిన సివిల్‌సప్లయ్ సంస్థ.. ఇప్పటివరకు 12వ పేజీలో



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన హనుమాన్ పూజా కార్యక్రమంలో దీక్షాధారులతో సహపంక్తి భోజనం(భిక్ష) చేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### పెట్రో ధరలతో మోదీ సర్కారు దోపిడీ

**మాగ్జిమం ట్యాక్సేషన్, మినిమం రిలీఫ్‌గా తీరు.. పెట్రో సెస్‌తో రాష్ట్రాలకు అన్యాయం**

**కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖాస్త్రం** 3

## సిద్ధూ సర్కార్ అవినీతిలో నం.1

- సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే బాంబు
- సీఎం ఆర్థిక సలహాదారే సంచలన ఆరోపణలు
- రాయరెడ్డి వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు 7

### నల్లగొండ కాంగ్రెస్‌లో 'ఉపాధి' చిచ్చు

- గుత్తా ప్రతిపాదనలకు కోమటిరెడ్డి చెక్ 12
- మంత్రి ఆదేశాలతో 3 కోట్ల పనులను కలెక్టర్ రద్దు
- సీరియస్‌గా తీసుకున్న మండలి చైర్మన్ గుత్తా
- వివరణ కోరుతూ అసెంబ్లీ సెక్రటరీ నోటీసు

### ప్రజలపై 'హైసెక్యూరిటీ' పిడుగు

**2019 ఏప్రిల్ 1 కన్నా ముందు వాహనాలన్నింటికీ ఎస్‌హెచ్‌ఆర్పీ నంబర్ ప్లేట్లు తప్పనిసరి** 13

**సెప్టెంబర్ 30లోపు మార్చుకోవాల్సిందే: రవాణాశాఖ**





పల్లెలను దేశానికి పట్టుగొమ్మలుగా మార్చాలన్న సంకల్పంతో కేసీఆర్ హయాంలో చేపట్టిన 'పల్లె ప్రగతి' ద్వారా పంచాయతీలన్నీ పచ్చందాలకు నెలవుగా మారాయి. కాంగ్రెస్ 16 నెలల పాలనా వైఫల్యంతో పల్లెల్లో పచ్చదనం మాయమైందనేందుకు ఈ చిత్రాలే సాక్ష్యంగా నిలిచాయి. నాడు నిజామాబాద్ జిల్లా శ్రీనగర్‌లో పచ్చగా కళకళలాడిన ప్రకృతి వనం నేడు ఇలా కళావిహీనంగా మారింది.

## కేసీఆర్ కృషి.. పంచాయతీ ఖుషీ

**పల్లెప్రగతికి నాటి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట**

- పంచాయతీల పురోగతి సూచికలో దేశంలోనే రెండో స్థానం
- 2022-23 నాటికి దేశవ్యాప్తంగా పురోగతి సాధించిన గ్రామాల్లో తెలంగాణ నుంచే 270 పంచాయతీలు ఎంపిక
- నాటి శ్రమ, ప్రాధాన్యం కారణంగానే నేటి ఫలాలు 11

## ఫొటోల కోసమైతే మేం రాం!

- సమయం ఇచ్చి చర్చిస్తామంటేనే వస్తం
- చర్చల తర్వాత 'ఎస్' ఆర్ 'నో' చెప్పాల్సిందే!
- డిమాండ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నరు?
- శాఖల నుంచి వివరాలు తెప్పించుకున్నరా?
- ప్రిన్సిపల్ సెక్రటరీలు నోట్‌లు సిద్ధం చేసిండ్రా?
- ఇవేవీ లేకుండానే చర్చలంటే ఎట్లా నమ్మేది?
- ఎవరిని మోసం చేద్దామనుకుంటున్నరు?
- డిప్యూటీ సీఎం పేషీలోని ఉన్నతాధికారితో ఉద్యోగ సంఘాల జేఏసీ నేత వ్యాఖ్యలు 11
- ఉద్యోగ జేఏసీతో 12న చర్చలు అనుమానమే



### నేడు యూనివర్సిటీల బంద్ 11

**అన్ని యూనివర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ పిలుపు**

**క్రమబద్ధీకరణ డిమాండ్‌తో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోరుబాట**

**జేఏసీ నేతల అరెస్టు, ఎక్కడికక్కడ అడ్డగింత, గృహనిర్బంధం**

**ఉన్నత విద్యామండలిని ముట్టడించిన కాంట్రాక్ట్ అధ్యాపకులు**